# మనిషి కోసం...



గుత్తికొండ సుబ్బారావు

# మనిషి కోసం...

గుత్తికొండ సుబ్బారావు   కవితాసంపుటి

స్పందన
సాహితీ సమాఖ్య

**MANISHI KOSAM**
*Free Verse*
*by*
**Guttikonda Subba Rao**


స్పందన సాహితీ సమాఖ్య ప్రచురణ : 77

మొదటి ముద్రణ – ఉగాది : 1975

రెండవ ముద్రణ – 10.10.'10

అట్టమీది చిత్రాలు : **శ్రీ శీలా వీర్రాజు**
లోపలి బొమ్మలు : **శ్రీ పాణి**

*ప్రతులకు :*
**స్పందన సాహితీ సమాఖ్య**
సత్నాం టవర్సు, మొదటి అంతస్థు
బకింగ్‌హాంపేట పోస్టాఫీసు ఎదురుగా,
గవర్నర్ పేట, విజయవాడ – 520002
సెల్ : 94401 67697, 94401 72642

*డి.టి.పి. & ప్రింటింగ్ :*
**శ్రీశ్రీ ప్రింటర్స్**
అరండల్‌పేట, కార్ల్‌మార్క్స్ రోడ్డు
విజయవాడ – 520 002
సెల్ : 94906 34849

*వెల :* **80/-**

# ఇదీ వరుస...


| | | |
|---|---|---|
| అనంత స్వప్నాల క్రాంతదర్శి | డా॥ కె.బి.లక్ష్మి | 12 |
| అందుకే ఈ స్పందన | డాక్టర్ జి.వి.పూర్ణచందు | 14 |
| మనిషి కోసమే | డా॥ సి. నారాయణరెడ్డి | 22 |
| మనిషికోసం కవిత్వం | కుందుర్తి | 24 |
| కలిసి రండి | | 28 |
| చూడపొండి | | 30 |
| ఎన్నాళ్ళిలా? | | 32 |
| పరువు నిల్పుకో | | 34 |
| ఏం చేస్తున్నావు నువ్వు? | | 36 |
| ‘జనవరి ఇరవయ్యారు’ | | 38 |
| జవాబు లేని ప్రశ్న | | 40 |
| అనుభవించిన అనంతరం | | 42 |
| దివాలా దీపావళి | | 44 |
| గాలి పడవ | | 46 |
| షరా మామూలే ! | | 48 |
| ఏం వ్రాయాలి నేను? | | 50 |
| వచ్చావా ఉగాది ! | | 52 |
| ముందుకే పోతున్నాను | | 54 |

| | |
|---|---|
| సామాన్యుని స్వగతం | 56 |
| చక్రనేమి పాట | 58 |
| నన్ను పోనివ్వండి ! | 60 |
| తప్పుకోండి తప్పుకోండి | 62 |
| ఈరోజు ... | 64 |
| తరమండి దూరంగా | 66 |
| ఇహం పొలిమేరల్లో పరం తొలిదారుల్లో ... | 68 |
| తెల్లవారిన రాత్రి | 70 |



# మనిషికోసమే

ఆధునిక కవి ఆశాజీవి.
ఆధునిక కవి చైతన్యశీలి.
ఆ ఆశ జన ప్రగతికోసం
ఆ చైతన్యం విప్లవాగ్నికోశం.

'మనిషికోసం' కవిత్వం రాస్తున్న
కొత్తకవి 'గుత్తికొండ'
నిరాశల నివురుల మధ్య
ఆశల విస్ఫులింగాలు వెతుకుతున్న జీవి

"వచ్చింది ఓ నూతన సంవత్సరం
తెచ్చింది ఓ ఆశల పత్రం"

ఇవి ఎవరో అన్న మాటలు కావు
'గుత్తికొండ' ఆశల మీటలు

ఎడారిలాంటి జీవితంలో
గులాబులకోసం గవేషించినా
కరాళ కాళ నిశీధంలో
తరిపి వెలుగుల కోసం అన్వేషించినా
అది తోటి మనిషికోసం.
ఆ మనిషి అభ్యుదయాధ్వంలో
పొందనున్న మజిలీకోసం.

'గుత్తికొండ' ప్రథమ కవితాసంపుటి
మౌలికధ్యేయం మానవాభ్యుదయమే.
ఔను - నేటి కవిత అక్షరాలా
మనిషి కోసమే.

హైదరాబాద్ **డా॥ సి.నారాయణరెడ్డి**
3-4-1975

# కలిసి రండి



అబద్ధాల పూబాటల్లోంచి నడిచిరాలేదు నేను
నిజం ముళ్ళ కంచెల్ని దాటుకుంటూ వచ్చాను
స్పృహ తప్పిన లోకం మొహం మీద వాస్తవాన్ని చల్లాలి
నాలా అరణ్యంలో చిక్కడిపోయిన నా సోదరుల్ని పిలవాలి!

మమ్మల్ని అక్కడ వదిలేసి వచ్చిన పెద్దమనుషులారా
దారి తప్పించి కనుమరుగైన జిత్తులమారి నక్కలారా
మీ క్షేమం కోసం మేం అహర్నిశలూ పలవరిస్తే
మా పీడ వదిలించుకోవాలనుకుంటున్నారా మీరు?
మిమ్మల్ని మేం క్షమించినా లోకం క్షమించదు.
లోకం క్షమిస్తే మాత్రం చరిత్ర సహించదు!

నగరంలోని నాజూకైన మేడలో
నాపసానుల కౌగిళ్ళ పొదరిళ్ళలో
నీతివాక్యాల గుడ్లు పెడుతూ
ప్రబోధాల పొదుగు పొదగొద్దు,
గుండెలుంటే మాతో కలసి నిలబడండి...
ఈ లోకం మరామత్తు పనిలో చేయి కలపండి...
నట్లు సరిచేసి పట్టు బిగించి
కలసికట్టుగా పనిచేద్దాం
యంత్రాంగాన్ని బాగుచేద్దాం
మంత్రాంగాన్ని మార్చివేద్దాం-

# చూడ పోండి



అరుణారుణోదయమైంది
తూరుపు దెస యెఱ్ఱబారింది
పశ్చిమ తరాల దాస్యభూమి
ఉత్కృష్ట ప్రాక్ పవిత్రభూమి
వేకువ కిరణాల కాంతిలో
విప్లవ జ్వాలలు రగిల్చింది....

అదిగదిగో  వినబడునదె
ఏడుకోట్ల కంఠాల వీరవిప్లవ ప్రళయఘోష !
అదిగదిగో కనబడునదె
మాతృదేవి దాస్యవిముక్త కంకణ ముక్తిసేన!

పొండి! పొండి! చూడపొండి!
మీరంతా చూసి రండి। రండీ! రండి!
ఆ కారుచిచ్చు, పెనుతుఫాను
మిమ్మల్నీ ముంచెత్తక ముందే
ఆ హెూరుగాలి, భేరినాదం
మీ గుండెల్నీ మండించకముందే-
ఆ వీరుల కాయాల గాయాలనుండి కారుతున్న
ఒక్కొక్క రక్తపు బొట్టు
లక్షలాది ముక్తిఫౌజు వీరుల పెట్టుగా
మానవతావాదపు మెట్టుగా
స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కలసికట్టుగా.....

ఎఱ్ఱటి, చిక్కటి రక్తం చిలికిన ఆ ప్రదేశం
దానవతతో  మానవత పోట్లాడుతున్న రణస్థలి
కోటికోట్ల మానవసమూహాల తీర్థస్థలి
తల్లిపాలు తాగి పెరిగిన ప్రతిమనిషికీ పుణ్యస్థలి !!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1858**

* * *